# పిల్లల బొమ్మల

# డా॥ బి.ఆర్. అంబేద్కర్



డా॥ మలయశ్రీ యం.ఎ.,

"ప్రజ్ఞ, కరుణ, సుమత, సుగుణాలు కలిగివుంది. కనుకనే నేను భౌద్ధ ధర్మాన్ని స్వీకరించాను. మరే మతములో కానీ ఈ గుణాలు కానరావు. బౌద్ధ ఆ సుగుణాల పాఠం బోధిస్తుంది. దీనిలో గ్రుడ్డి నమ్మిక, మూఢ విశ్వాసాలు, సాంప్రదాయిక వాదానికి స్థానంలేదు. సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వతంత్రతలనే మానవులకు అది ప్రబోధిస్తుంది. పైగా స్త్రీ, పురుషుల మధ్య కూడా స్వేచ్ఛా సమానతలను నెలకొల్పుతుంది. సామ్యవాదం తెచ్చే మార్పు హింసద్వారా, బౌద్ధం సాధించే మార్పు హింస తోనో రక్తం ప్రవహింపజేస్తూనో కాదు - శాంతితో సాధిస్తుంది. కార్తూస్‌తో కాదు కరుణతో తేస్తుంది."

**- డా॥ బి. ఆర్. అంబేద్కర్**

"మానవ సమాజంలో దు:ఖం వుంది. దాన్ని తొలగించాలి. ప్రజలు సుఖంగా జీవించాలి సమాజం, ప్రజాస్వామ్యం అనడానికి ముందు ప్రజలలోని అజ్ఞానం, దారిద్ర్యం గురించి మన హృదయాల్లో సానుభూతి పెంచుకోవాలి. దరిద్రం ఒక సామాజిక రోగం. పాలకులు చిత్తశుద్ధిగా శ్రమించినప్పుడే ప్రజాస్వామ్యం సఫలమవుతుంది. ప్రజాతంత్రం భావాలకు వ్యతిరేకులు లేదా నిర్లిప్తులు అయిన వారి చేతుల్లోకి ప్రజాస్వామ్య ప్రభుత్వాధికారం పోగూడదు. అలాంటి వారితో ప్రజాస్వామ్యవాదం ఆచరణకు రాదు, సరికదా-దోపిడీగాళ్ళకు రక్షణ యేర్పడుతుంది. దేశ-సమాజ ఆర్థిక వ్యవస్థ అధిక వస్తూత్పత్తి పెంపొందేలా చేయాలి. ధనికుల చేతుల్లోకి సంపద చేరేలా వుండకూడదు. దేశ ఆదాయం ప్రజల కందరికీ సమానంగా పంపిణీ కావాలి. ఇక్కడ ధనికులు ప్రజాస్వామ్య పక్షంలో లేరు."

డా॥ - **అంబేద్కర్**

నాడు భారత రచనకోసం శూద్రుడయిన వ్యాసుణ్ణి వేడుకున్నారు. నేడు భారత రాజ్యాంగ రచనకోసం హరిజనుడనయిన నన్ను ఆశ్రయించారు.

పీడింప బడుతున్న వాళ్ళు రాజ్యాంగాన్ని విప్లవాత్మకంగా మార్చు కోవల్సిన గురుతర బాధ్యత వుంది. అది యెంత త్వరగా సాధించితే అంత తొందరగా దేశానికి క్షేమం కలుగుతుంది.

దౌర్భాగ్యంవల్ల నేను హిందూ సమాజంలో జన్మించాను. అది నా వశంలో లేని అంశం. కాని, నేను హిందువుగా మాత్రం మరణించను. ఇది నా స్వాధీనంలో వున్న విషయం."

**-డా॥ అంబేద్కర్**

# అంబేద్కర్

**బా**బాసాహెబ్ డా॥ భీంరావ్ అంబేద్కర్ గొప్ప విద్యావంతుడు. మహా మేధావి. ప్రఖ్యాత న్యాయవాది. భారత రాజ్యాంగ నిర్మాత. బహుభాషావేత్త.

ఆయన జీవితమంతా సంఘర్షణలతో నిండి వుంది. విశ్రాంతి లేని పోరాటం సాగించిన సంఘ సంస్కర్త, కరుణాళువు, మానవ తావాది. ఆయన దారిద్ర్యాన్ని ద్వేషించాడు. సమతను జన సంక్షేమాన్ని కోరుకున్నాడు. అందుకోసం ఆయన ఎన్నుకున్నది శాంతి మార్గం. ఆందోళన చేసి బాధితులు తమ హక్కులు సాధించుకోవాలి అని అన్నా-హింసను అంగీ కరించలేదు. రక్తపాతాన్ని మెచ్చని కరుణామయుడు. కనుకనే తన చివరి దశలోనైనా బౌద్ధ ధర్మాన్ని స్వీకరించాడు. భారత దేశాన్ని ఈ జాతిని ఆయన ప్రేమించాడు. కాని, హిందూమతంలోని వర్ణ వ్యవస్థను అంగీకరించలేక పోయాడు. పైగా అసహ్యించుకున్నాడు. ఒక అంటరాని కులంలో పుట్టి అత్యున్నత విద్యార్జన గావించినా, ఉన్నత పదవులు చేపట్టినా తాము పుట్టిన కులం కారణంగా సమాజంలో ఎదురయిన అవమానాలను గుండెలో దాచుకున్నాడు. తనకేకాదు తనలాంటి లక్షల కోట్ల భారతీయు లకు బాధా విముక్తి కావించాలని స్థిరనిర్ణయం తీసుకొన్నాడు.

ఆ కాలంలో హరిజనులపై అత్యాచారాలు బాగా జరిగేవి. ఈ కాలంలో తక్కువ గనకనా? వార్తా పత్రికల్లోని పతాక శీర్షికల్లో అవే కన్పిస్తు న్నాయి కదా! మందిరాలకు రానిచ్చేవారు కాదు. అంటరానితనం అంటురోగం బలంగా వ్యాపించి వుండేది. అచర్మకారులను శ్రమజీవులని, పంచములని, అస్పృశ్యులని ముద్రపడి వుంది. గ్రామం వెలుపల నివాసం. కష్టప్రదమైన జీవనం. వారికి అడుగడుగున ఎదురయ్యే కష్టాలు కన్నీళ్ళు చూసి అంబేద్కర్ జాలిగుండె చలించింది. ద్రవించింది. తన వారి స్థితి-గతిని మెరుగు పరచడానికి జీవితాంతం శ్రమించాలని దృఢ ప్రతిజ్ఞ తీసుకున్నాడు. కరుడుగట్టిన స్వార్థ సంకుచిత హిందూ సమాజంతో తీవ్రంగా పోరాడాడు.

ఇతరుల సంగతి వదలండి అంటరానివాళ్ళను హిందువులేనని అంగీకరించడానికి గాంధీజీ మొదట తటపటాయించాడంటే ఆ కాల ప్రభావాన్ని గమనించవచ్చు. ఆ తర్వాత అస్పృశ్యులనబడే వారిని హరిజను లని మరో ముద్దుపేరుకు బానిసలను చేశాడు. కాని వారిని పురజనులతో సమానంగా భావించే ధైర్యం లేకపోయింది. అప్పటికి కాంగ్రెస్‌కు ఉద్యోగాల రిజర్వేషన్‌ల ప్రయోజనాల నాశించి ఇప్పటికీ వాళ్ళు హిందూసమాజంలో పూర్తిగా విలీనం కాలేకపోతున్నారు. పల్లెల్లో ప్రాచీన వృత్తిధర్మాల కారణంగా ఆర్థిక పరిస్థితులు దిగజారి వున్నందుననూ వారి తేడా ఇంకా కొనసాగుతూ కున్నది. ఈ వచ్చిన మార్పయినా డా॥ అంబేద్కర్‌గారి కంటి చలవవల్ల, గుండె బలంవల్ల, జీవన త్యాగం వల్ల.

స్వాతంత్ర్యానికి పూర్వంనుంచే షెడ్యూల్డు కులాల వారి సాంఘిక సమానతలకు, రాజకీయ ప్రవేశానికి, విద్య, ఉద్యోగాది రంగాల్లో ప్రవేశం కల్పించడానికి ప్రభుత్వంతో తీవ్రపోరాటం సాగించాడు. రెండు రౌండు టేబిల్ సమావేశాల్లోనూ దళిత జన పక్షంగా పాల్గొన్నాడు. ఒక మేధావిగా సంఘ సంస్కర్తగా భారతదేశ చరిత్రలో డా॥ అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలిచి వుంటుంది.

## జన్మస్థలం - జాతి

మహారాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో అంబవాడ అనే గ్రామం వుంది. అది కొంకణ ప్రాంతం. అక్కడ మాట్లాడేది కొంకణీ భాష. గోవా ప్రాంతానికి అదే మాతృభాష. ఇప్పుడా ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలో చేరి వుంది.

అక్కడ "మహర్" అనబడే "పంచముల" ఇంట్లో అంబేడ్కర్ జన్మిం చాడు. మహర్‌లు హరిజనులు. వారిది వీరజాతి. శ్రమజీవులు. మహా రాష్ట్రలో మహర్‌లు లేని గ్రామంలేదు. రాష్ట్ర జనాభాలో నూటికి తొమ్మిది - పది శాతము వాళ్ళే. ఆంగ్లేయ సేవలో, స్వతంత్ర భారత సేవలోనూ మహర్లవి ప్రత్యేక పటాలాలుండేవి. ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాల కాలంలోనూ వారు పేరు పొందిన సైనికులు.

ఆర్యులకంటె ముందుగానే మహారాష్ట్రకు చేరుకొన్న ఈ తెగ ఆర్యులతో యుద్ధాలు చేశారని కొందరంటారు. మొదట క్షత్రియులే అయినా కాలక్రమాన రాజ్యాలు పోయి ఆస్తులు చెడి మామూలు స్థాయికి చేరుకొన్నారని మరికొందరంటారు.

డా॥ అంబేద్కర్ పరిశోధించి ప్రకటించిన విషయం ప్రకారం వారు స్థానికులు, ఆదివాసులు, భూమిపుత్రులు అంటే వ్యవసాయాన్ని నమ్ముకొని జీవించిన వారన్నమాట.

ఇప్పటికీ గ్రామల్లో భూమి తగాదాలు వస్తే మహర్లే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. అంటే భూముల కొలతలు గట్లు స్థానికులకే కదా పరిచయమై వుంటాయి.

శవాలను కాల్చడానికి, శ్మశానాలకు కట్టెలు చేర్చడం, చచ్చిన పశువులను తీసుకెళ్ళి చర్మాలు తీసి శుభ్రం చేసి భద్రపరచడం, గ్రామాధికారులు చెప్పిన విషయాలను ఊళ్ళో డప్పు చాటింపు వేయడం, వాళ్ళుచేసే ముఖ్యమైన పనులు. గ్రామ సుంకరులుగను ఆ జాతివారు నియమింపబడేవారు. వ్యవసాయ కూలీలుగా స్త్రీలు - పురుషులు రైతులకు సహకరించేవారు.

అయితే వారికి అంటరానివారనే ముద్రవేసింది సమాజం. అగౌరవం గానూ చూసింది.

పనిచేయనివారే ఎక్కువని, పనిచేసేవారు తక్కువనే తప్పుడు సిద్ధాంతం అమలుపరిచింది. అది అంబేద్కర్ మనస్సును చాలా బాధిం చింది. ఆస్తులు, అధికారాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dr+B+R+Ambedkar**

* * *